క్లుప్తంగా

నేడు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం 3వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 5:30 గంటల నుంచి సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కల్చరల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఆదిరాజు పురుషోత్తమరావు, ఎస్.ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారులు, కళాభిమానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్–1 సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కేవీ దానవాయిగూడెం సబ్ స్టేషన్ సారథినగర్ 11 కేవీ విద్యుత్ లైన్‌కు మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ స్టేషన్ ఏఈ మౌల్విక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సారథినగర్, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, జూబ్లీస్కూల్ ఏరియా, జూబ్లీక్లబ్ రోడ్, ఫిష్ హౌస్ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని 15వ డివిజన్ అల్లీపురం ఫీడర్ విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఖమ్మం అర్బన్ ఏఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

అనుమతి లేకుండా సభలు, ర్యాలీ చేయొద్దు..

నేలకొండపల్లి: ఎన్నికల కోడ్ ఉన్నందున్న ఏ పార్టీ కూడా అనుమతులు లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహించొద్దని ఎస్సై బీ.సతీష్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సభలు, ర్యాలీలు చేయాలంటే 48 గంటల ముందు రిటర్నింగ్ అధికారికి సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్థికసాయం

ఖమ్మంఅర్బన్: ఇటీవల ప్రమాదవశాత్తు నీటిలో పడి అనారోగ్యం పాలైన మెకానిక్ నాగుల్ పాషాకు మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు వంగాల కొండలరావు, అప్పారావు, శ్రీను, మురళి, బ్రహ్మర, అన్వర్, రవి, వెంకట్, గంగరాజు, శేషు, సుభాని, అనిల్, జగదీష్ పాల్గొన్నారు.

13 మంది బైండోవర్

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మందిని శనివారం పోలీసులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా వీరిని తహసీల్దార్ ఎస్.శ్వేత ఎదుట బైండోవర్ చేయగా ఆమె మాట్లాడారు. ఎన్నికల దృష్ట్యా అవాంచనీయ సంఘటనలు జరగకుండా బైండోవర్ కేసులు నమోదు చేసి, రూ.లక్ష సొంత పూచీకత్తుతో విడుదల చేసినట్లు తెలిపారు.

గోశాలకు దాణా వితరణ

ఖమ్మంగాంధీచౌక్: మహాలయ అమావాస్య సందర్భంగా ఖమ్మం నగరంలోని గొల్లగూడెంలో ఉన్న ఓమ్ శ్రీ గోశాలకు శ్రీ స్తంభాద్రి సేవా సమితి శనివారం రూ.67వేల విలువైన దాణాను వితరణ చేసింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, పులిపాటి సంపత్, రామారావు, పొట్టి ప్రసాద్, నవీన్,రామ్మోహన్‌రావు, నర్సింహారావు, నాగరాజు, శ్రీనివాసరావు, పబ్బతి ప్రదీప్, నరేష్, కటకం భాస్కర్, గజ్జి సూర్యనారాయణ, నాగేశ్వరరావు, చల్లా రమేష్, యల్లారావు, వెంకటేశ్వర్లు, రమణ, కృష్ణ, భద్రయ్య, వెంకటరెడ్డి, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం

రఘునాథపాలెం: మండల కేంద్రమైన రఘునాథపాలెంలో సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్సై కొండలరావు సిబ్బందితో శనివారం తనిఖీలు ముమ్మరం చేశారు. వాహనాలు, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేశారు.

వర్గీకరణకు పాదయాత్ర

కామేపల్లి: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన శనివారం మండలంలోని పండితాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగూరు ఆనందరావు, ప్రభాకర్, పాటిబండ్ల ప్రసాద్, మామిడాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	చిన్నా
సాయిరాం	యూనివర్సిటీ, రతినిర్వేదం
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	చంద్రముఖి 2
సుందర్	మిస్టరీ

- ఖమ్మం గాంధీచౌక్

పూల సంబురం షురూ



భారీ బతుకమ్మ

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబురాలు శనివారం అంగరంగవైభవంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మను పూజించారు. వాడవాడలా అందరూచేరి బతుకమ్మ పాటలు పాడుకుంటూ కోలాటాలు, నృత్యాలతో సందడిచేశారు. నైవేద్యం సమర్పించి నిమజ్జనం చేశారు. ఇలా అందరూ ఒక్కసారి చేరడంతో వీధులన్నీ కోలాహలంగా మారాయి.

- సాక్షి నెట్‌వర్క్

బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

- తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ
- వాడవాడలా బతుకమ్మలతో మహిళల కోలాహలం



విజయనగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు, చిన్నారులు



బతుకమ్మతో యువతులు..



ఇందిరానగర్ కాలనీలో..



తిరుమలాయపాలెం: సోలీపురంలో..



కామేపల్లి: పండితాపురంలో..



ఖమ్మంఅర్బన్: పాండురంగాపురంలో..



కూసుమంచి: చేగొమ్మలో..



ఖమ్మంగాంధీచౌక్: శ్రీనివాసన్ కాలనీలో..



ఖమ్మం స్పోర్ట్స్: కేఎండీసీలో..



ఖమ్మం సహకారనగర్: హార్వెస్ట్‌లో..



డీఆర్ఎస్‌లో డిగ్రీ కళాశాలలో..

తక్కువ సమయంలో అభివృద్ధి

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంఅర్బన్: అతి తక్కువ సమయంలో ఖమ్మాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేశామని, గడిచిన నాలుగేళ్లలో ఖమ్మం స్వరూపం పూర్తిగా మారిపోయిందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని 12వ డివిజన్‌లో పులిపాటి ప్రసాద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్‌కు తన ఆలోచనలు చెప్పినపుడు నిధుల సంగతి తాను చూసుకుంటానని హామీ ఇవ్వడంతో అభివృద్ధి సాధ్యమైయిందన్నారు. నగరంలోని ప్రతీ ప్రధాన రోడ్డు విస్తరించి సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేశామని, నేడు ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం చైర్మన్ చిన్ని కృష్ణారావు, గరికపాటి వెంకటేశ్వరరావు, వల్లభనేని రామారావు, కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, పసుమర్తి రాంమోహన్, సందీప్, పసుమర్తి లక్ష్మణరావు, కొత్తా వెంకటేశ్వర రావు, అమరబోయిన వెంకటేశ్వర్లు, మాటూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

నేలకొండపల్లి: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని మండల నోడల్ అధికారి కె.జమలారెడ్డి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన బీఎల్ఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై దృష్టి సారించాలని చెప్పారు. సెక్టోరియల్ అధికారి మన్మథరావు, తహసీల్దార్ ఎస్.శ్వేత తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుల సమాచారం అందించండి

నేలకొండపల్లి: పల్లెలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ కుమ్మరి పోశెట్టి తెలిపారు. నేలకొండపల్లిలో ఎక్సైజ్ స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని సూచించారు. ఈమేరకు గుడుంబా తయారీ, అమ్మకాలు, బెల్ట్ షాపుల నిర్వహణ సమాచారం తెలిపిన వారు తమకు తెలియచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐలు రాధాకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

మిరప తోటల పరిశీలన

కామేపల్లి: మండలంలోని జాస్తిపల్లి, పండితాపురం గ్రామాల్లో మిరప తోటలను మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత సీజన్‌లో మిరపకు వచ్చే తెగుళ్ల గురించి రైతులకు వివరించారు.

ఎమ్మెల్యే పరామర్శ

తిరుమలాయపాలెం: మండలంలోని బీరోలు గ్రామంలో ఎంపీటీసీ మాలతి అత్త రామేశ్వరమ్మ ఇటీవల మృతిచెందడంతో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి, ఏలువారిగూడెం సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాటం

ఖమ్మంరూరల్: అమరుల స్ఫూర్తితో వర్గ పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా. నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పోలేపల్లిలో ఇటీవల మృతి చెందిన మద్ది అనసూర్యమ్మ సంస్మరణ సభ శనివారం నిర్వహించగా ఆయన మాట్లాడారు. బి. రమేష్, వి.సుదర్శన్‌రెడ్డి, ఎస్.నవీన్‌రెడ్డి, ఎం.సత్యనారాయణ, ఎర్రా శ్రీనివాసరావు, నంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

కొలువుదీరిన పాండవులు

కామేపల్లి: దసరా పండుగను పురస్కరించుకొని పండితాపురం గ్రామంలో పంచ పాండవుల విగ్రహాలను శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా విగ్రహాలను మేళతాళాల నడుమ గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక బోనం చెల్లించి నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.



పూజలు చేస్తున్న ముదిరాజ్ కులస్తులు


రాష్ట్రస్థాయి టోర్నీకి ఎంపిక



నగదు అందజేస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మం స్పోర్ట్స్: సూర్యాపేటలో ఈనెల 25, 26వ తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బొడ్డు విక్రమ్ ఎంపికయ్యాడు. ఆయనకు శనివారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ రూ.వెయ్యి నగదు అందజేశారు. పీఈటీ బి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శినిలో 'ఫ్రెషర్స్ డే'



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నవీన్‌బాబు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్, ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రవక్త బోధనలు అనుసరణీయం

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రవక్త బోధనలు అనుసరణీయమని, ఆయన బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలని జమాతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ జాఫర్ అన్నారు. శనివారం నగరంలోని అజీజ్‌గల్లీలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ఇలియాస్, అలీముద్దీన్, ఇర్షాద్, జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా, ఉపాధ్యక్షుడు సమీ, అబ్దుల్ మల్లిక్, అబ్రార్ అలీ, రఫీ, ఆమెర్, మతిన్, ఖాసీం, సుబూర్, ముజీబ్, యూసఫ్‌షరీఫ్, రాఫే, రజాక్, గౌస్, లతీఫ్, హాది, నిజాముద్దీన్, ఫయాజ్ పాల్గొన్నారు.

ఆదిపరాశక్తి పాలయమాం..

- నేటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- ముస్తాబైన ఆలయాలు, ఉత్సవ మండపాలు



నవరాత్రులకు సిద్ధమైన జమ్మిబండ

ఖమ్మంగాంధీచౌక్: ఆదిపరాశక్తిగా కొలిచే అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. దేవీ శరన్నవరాత్రులు అశ్విని మాసం శుక్లపక్షంలో ప్రారంభమవుతాయి. ఈ ఏడాది ఆదివారం ప్రారంభమై 23వ తేదీన విజయ దశమితో ముగుస్తాయి.

ముస్తాబైన ఆలయాలు, మండపాలు

ఖమ్మం నగరంలోని దాదాపు అన్ని ఆలయాల్లో ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. త్రీటౌన్ గుట్టల బజార్‌లో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో కూడా ఈ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఆలయాలను మండపాలను విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు.

విగ్రహాల విక్రయాలు..

ఈ ఉత్సవాలకు రాజస్థాన్ కళాకారులు ఖమ్మం నగరంతో పాటు, వివిధ ప్రాంతాల్లో తయారు చేయగా, కొందరు వ్యాపారులు మహారాష్ట్ర నుంచి కూడా విగ్రహాలను తీసుకువచ్చి విక్రయించారు. విగ్రహం సైజు, అలంకరణను బట్టి పెద్ద విగ్రహాలను రూ. 8 వేల నుంచి రూ. 25 వేల వరకు విక్రయాలు జరిగాయి.

ప్రత్యేక అలంకరణలు, పూజలు

నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేస్తారు. ఒక్కో రోజు ఒక్కో అలంకరణలో అమ్మవారిని అలంకరించి, ఇష్టమైన పూలతో, నైవేద్యాలతో పూజిస్తారు. పలు ఆలయాల్లో, మండపాల్లో ఉత్సవాలు నిర్వహించే వారు శక్తి స్వరూపిణికి శరన్నవరాత్రులను ఆచరిస్తారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు మాలాధారణ స్వీకరించి ప్రత్యేకంగా నిష్ఠతో కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రతినిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు కూడా చేస్తారు.



అమ్మవారి విగ్రహం

ఈ మేరకు అమ్మవారు మొదటిరోజు శ్రీ వజ్రకవచ అలంకరణలో, రెండో రోజు బాలాత్రిపుర సుందరీదేవీగా, మూడో రోజు శ్రీ వారాహి దేవిగా, నాలుగోరోజు అన్నపూర్ణదేవిగా, ఐదో రోజు అర్ధనారీశ్వరీ దేవిగా, ఆరో రోజు మహాలక్ష్మీగా, ఏడో రోజు సరస్వతి మాతగా, ఎనిమిదో రోజు శ్రీ నవదుర్గాదేవిగా, తొమ్మిదో రోజు మహిషాసుర మర్ధిని దేవిగా దర్శనమివ్వనున్నారు.

ఉత్సవాలు ప్రత్యేకంగా నిర్వహిస్తాం



శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తాం. ఈ ఏడాది 47వ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించటం ఆనందంగా ఉంది. ప్రతీ రోజు అమ్మవారిని ఒక్కో అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తాం. ప్రతి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. విజ దశమి వైభవంగా నిర్వహిస్తాం.

– మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, చైర్మన్, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయం

భక్తుల కొంగు బంగారం



శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని కొలవటం ద్వారా భక్తుల కోరికలు తీరుతాయని నమ్మకం. ఉపద్రువాలను నిలువరించే శక్తి స్వరూపిణి అమ్మవారు. శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అనాధిగా ఖమ్మం నగరంలో జమ్మిబండపై శరన్నవరాత్రి ఉత్సవాలు పారువేట, దసరా వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నాం.

– కొత్తూరు జగన్మోహన్‌రావు, ఈవో, శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం,

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పొన్నాల లక్ష్మయ్యపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం శనివారం ర్యాలీ నిర్వహించి మయూరిసెంటర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన బీసీలను అగ్రకులాల వారు అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని, బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఎఫెక్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నం వెంకటేశ్వరరావు, ఎం.పూర్ణ చంద్రరావు, కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజీ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, పొల్సంచ రామారావు, గోళ్ల వెంకట్, నాయకులు రాపర్తి రాజా, పారా ఉదయ్, వెంకట్, రవి, ఆకుల సాయి, రాజేష్, హరీష్, నాగసాయి శేఖర్, కార్తిక్ పాల్గొన్నారు.

కాపులకు పెద్దపీట వేసింది కాంగ్రెస్ పార్టీనే

ఖమ్మంవన్‌టౌన్: కాపులకు పెద్దపీట వేసింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మున్నూరు కాపు యువజన విభాగం జిల్లా నాయకులు నరాల నరేష్‌మోహన్ నాయుడు అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని నిరసిస్తూ నగరంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొగిలిశెట్టి నరేష్, గంగిశెట్టి శ్రీనివాస్‌నాయుడు, శీరంశెట్టి వేణు, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవల్లిక మృతికి బాధ్యత వహించాలి

ఖమ్మంరాపర్తినగర్: నిరుద్యోగి ప్రవల్లిక మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటిరాల రామకృష్ణ ఆరోపించారు. శనివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీఎస్‌పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నాగుల్ మీరా, శివనాయక్, కౌశిక్, యాకేష్, రోహిత్ ప్రతాప్, మురళీ, క్రిష్ణవంశీ, నరేష్ పాల్గొన్నారు.

నేలకొండపల్లి: ప్రవల్లికది ప్రభుత్వ హత్యేనని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికలలో యువత, నిరుద్యోగులు, విద్యార్థులు కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



గ్యారెంటీ కార్డులతో ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాదరెడ్డి

కూసుమంచి: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాయకన్‌గూడెం గ్రామంలో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గారడీ మాటలతో ప్రజలను మోసం చేస్తుందని, ఆ మాటలు విని ప్రజలు మరోసారి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మట్టె గురవయ్య, మాజీ సర్పంచ్ దేవర అమల, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లింగారెడ్డి, గోపాల్‌రెడ్డి, గంగయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, భీష్మాచారి, వినయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటించారు. నాయుడుపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, హరినాథ్, సూదగాని ఉపేందర్, ప్రసాద్, ఏనుగు వెంకటరెడ్డి, అశోక్, రమేష్, ఎర్రంశెట్టి వెంకటరమణ, కర్లపూడి. భద్రకాళి, సురేష్ ఉన్నారు.

ఇల్లెందుపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

కామేపల్లి: ఇల్లెందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు, తాళ్లగూడెం సర్పంచ్ లకావత్ సునీత,పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య అన్నారు. శనివారం తాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తాళ్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారని ఇది అవాస్తవమన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు అప్పారావు, రమేష్, కృష్ణ, బాలశౌరి, కోటేశ్వరరావు,కోమట్ల రామారావు పాల్గొన్నారు.